


హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## ఆచూపులో

**మూలవాక్యము: లూకా 22:61 అప్పుడు ప్రభువు తిరిగి పేతురువైపు చూచెను.**

**ముందుమాట:** ప్రతి చూపుకు ఒక అర్ధం ఉంది. ఆచూపులో వారి ఆశలు, కోరికలు, భావాలు వ్యక్తమవుతాయి. ప్రభువైన యేసుక్రీస్తు వారు పేతురును ఎన్ని మారులు చూచారు, మాట్లాడారు. కాని తాను అప్పగింపబడే రోజు రాత్రి కోడి రెండుమారులు కూయక మునుపే నన్ను యెరుగనని ముమ్మారు అంటావు అని చెబితే పేతురు ఒప్పుకోలేదు. కావాలంటే మరణానికి కూడా ప్రభువుతో వస్తానన్నాడు కానీ, ముమ్మారు ఎరుగను అని పేతురు బొంకిన తరువాత ప్రభువు పేతురువైపు చూచాడు. పేతురు జీవితంలో ఆ చూపుకు చాలా బాధ, వేదన, నమ్మకం పోగుట్టుకున్నామన్న బాధ, మనం ఎందుకిలా  చేశామన్న తపన ఉండి ఉంటాయి.కాని ఆ చూపులోనే పేతురుకు క్షమాపణ దొరికింది.

అంతకుమునుపే సీమోను- సాతాను మిమ్మును గోధుమల వలె జల్లించుటకు కోరుకొనెను గాని, నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని గాని నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమనెను **(లూకా 22: 31-32)**

**మత్తయి 26:75** లో యేసు తనతో అనిన మాట పేతురు జ్ఞాపకము తెచ్చుకొని వెలుపలికి పోయి సంతాపపడి యేడ్చెను. తన తప్పిదాన్ని సరిచేసుకున్న పేతురు చివరకు హతసాక్షిగా చనిపోవటం గమనార్హం.

### ప్రాకృతిక నేత్రాలు:

**1. నేత్రాశ: ( కన్నులతో చూచి హృదయములో ఆశ పడటమే నేత్రాశ )**

**1యోహాను 2:16** లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు, నేత్రశయు జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే.

**2. హవ్వ పండును చూచింది (దిగంబరురాలు అయ్యింది)**

**ఆది 3:6** స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను,అతడుకూడ తినెను;

**ఆది 3:7** అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను: వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి.

**3. లోతు నీరు, పచ్చిక చూచాడు: (అగ్ని గంధకాలు)**

**ఆది 13:10** లోతు తన కన్నులెత్తి యొర్దాను ప్రాంతమంతటిని చూచెను. యెహోవా సొదొమ గొమొఱ్ఱా అను పట్టణములను నాశనము చేయకమునుపు సోయరుకు వచ్చువరకు అదంతయు యెహోవా తోటవలెను ఐగుప్తు దేశమువలెను నీళ్లుపారు దేశమైయుండెను.

**ఆది 19:24** అప్పుడు యెహోవా సొదొమమీదను గొమొఱ్ఱామీదను యెహోవాయొద్దనుండి గంధకమును అగ్నిని ఆకాశమునుండి కురిపించి।

**4. సంసోను అందాన్ని చూచాడు:(అందుకే కన్నులు ఊడబెరికారు)**

**న్యాయాధి 16:4 పిమ్మట అతడు శోరేకు లోయలోనున్న దెలీలా అను స్త్రీని మోహింపగా।**

**న్యాయాధి 16:21** అప్పుడు ఫిలిష్తీయులు అతని పట్టుకొని అతని కన్నులను ఊడదీసి గాజాకు అతని తీసికొనివచ్చి యిత్తడి సంకెళ్లచేత అతని బంధించిరి.

**5. పనివాని భయమును పోగొట్టటానికి ఏలియా పనివాని కండ్లను తెరచుట:**

**2 రాజులు 6:17** యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థనచేయగా యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషాచుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేతను రథములచేతను నిండియుండుట చూచెను.

**6. తోమా అపనమ్మిక: కంటితో చూడటం కాదు. వ్రేలుతో, చేతితో పరీక్షిస్తే అప్పుడు నమ్మిక**

**యోహాను 20:25** గనుక తక్కిన శిష్యులు– మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు– నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.

**7. గలిలయ మనుష్యులకు వరము:**

**అ.కా 1:11** గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు. చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.

**8. ప్రతి నేత్రమునకు అవకాశము:(రెండవ రాకడ)**

**ప్రక 1:7** ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచిన వారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమేన్.

## మనోనేత్రములు:

**1. సేవకులకు ఉండవలసిన నేత్రం:(మనోనేత్రం)**

**యోహాను 4:35** ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను.

**చేయవలసిన ప్రార్థన** (మత్తయి 9:38)

**2. ఏకైక భాగ్యమును పొందిన యోహాను: పత్మసులో పరవాసియైన యోహాను ప్రభువును దర్శనంలో చూచారు.**

**ప్రక 1:14** ఆయన తలయు తల వెండ్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగాఉండెను. ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను.

**3.చూపుకు సమస్య : మనో నేత్రములకు గ్రుడ్డితనము**

**2 కొరింథీ 4:4** దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

## 4.సమస్యకు  పరిష్కారం: నేత్రములకు మందు:

**ప్రక 3:18** నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లనివస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.

**Treatment procedure:**

ప్రభువుని వెలుగుగా చూచిన పౌలు:అ:కా: 9:3 పౌలు గ్రుడ్డివాడవటం:అ:కా: 9:8

**సమస్య:** అ:కా: 9:12 అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుట చూచియున్నాడని చెప్పెను.

**పరిష్కారం:** అ:కా: 9:17 అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి– సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టిపొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపి యున్నాడని చెప్పెను.

ఒక్కసారి హస్తనిక్షేపణ చేస్తే బాప్తిస్మము పొందాడు పౌలు. మరి ఎంతమంది దైవసేవకులు ఎన్ని మార్లు మీ మీద చేతులుంచి ప్రార్థన చేస్తే మీరు మారరే, మారలేదే, తప్పు దైవసేవకులలో కాదు.మీలో, లోబటంలోపొరపాటు. ఇకనైన మనం మారుదాం.

**కంటిమీది పొరలు రాలాలి:**

అ:కా: 9:18 అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టికలిగి, లేచి బాప్తిస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

**హెచ్చరిక:**

1. 2 పేతురు 2:14 వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలవారును, అస్థిరులైనవారి మనస్సులను మరులుకొల్పుచు లోభత్వమందు సాధకముచేయబడిన హృదయముగలవారును, శాపగ్రస్తులునైయుండి
2. సామె 30:13 కన్నులు నెత్తికి వచ్చినవారి తరము కలదు. వారి కనురెప్పలు ఎంత పైకెత్తబడియున్నవి!

ప్రభువు విలువ తెలుసుకోలేని యూదా, ప్రభువు పాదాలపైన పోయబడ్డ అత్తరు విలువ, దానిని ఏలాగు వాడితే బాగుంటుందో, లెక్కలేయసాగాడు. ప్రభువు యూదాను సున్నితంగా మందలించడం గమనార్హం. కన్నులు నెత్తికి ఎక్కితే క్రీస్తును కూడా లెక్కచేయని వారికి ఈ వాక్యం వర్తిస్తుంది. యూదా తనలో తాను మేధావి అనుకున్నాడు. కాని వాడు దొంగ అని, డబ్బు సంచిలోనిది దొంగిలిస్తున్నాడని, బీదలపై శ్రద్ధకలిగి కాదని తోటి శిష్యుడే సాక్ష్యం పలికాడు.

**కంటికి కనబడనివి:**

1కొరింథీ 2:9 ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికివి నబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది.

**ముగింపు:** యెరూషలేము నుండి గాజాకు వెళ్తున్న, కందాకే రాణి క్రింద మంత్రి యైన నపుంసకునికి ఫిలిప్పు యెషయా గ్రంథంలో యేసుక్రీస్తుకు సంబంధించిన వాక్యభాగము చూపించి వివరించే సరికే బాప్తిస్మము కావాలని కోరుకున్నాడు. మరి మీరు ఎందుకు బాప్తిస్మము తీసుకోలేదు. తీసుకున్న అది కూడా నీటిబాప్తిస్మము. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందారా? అగ్నిబాప్తిస్మము(శ్రమలబాప్తిస్మము) పొందారా? నింద, అవమానము, కన్నీరు, కష్టము, చెరసాల అనుభవించుకుండ ప్రభువు నుండి ఏం పొందాలనుకున్నారు. బాప్తిస్మము తరువాత మీజీవితం ఏలా ఉంది. ఎక్కడ

వేసిన గొంగలి అక్కడేనా? లేక దినదినము రూపాంతరము చెందుతూ, నవీన స్వభావంలోకి వచ్చారా  లేదా? ఒకవేళ లేకపోతే సిలువపై దొంగ ప్రభువును చూచినట్లు చూడండి. వేడుకోండి. రక్షణ భాగ్యం పొందుకోండి.

**అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక!**

దైవాశ్శీస్సులు.

**ఆమేన్. ఆమేన్. ఆమేన్**